# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 28 జనవరి, 2025 | పేజీలు : 08


## ప్రజాపాలన గ్రామసభల దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ, భరోసా నూతన రేషన్ కార్డులు , రైతు భరోసా పథకాల కొరకు ప్రజాపాలన గ్రామసభలలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తిచేసి ఆనెన్లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ నాలుగు పథకాలపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసాలో వ్యవసాయేతర భూములను గుర్తించకుండా ఏమైనా మిగిలి ఉన్నట్లయితే వాటిని త్వరగా నమోదు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తుల ను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ,రేషన్ కార్డుల కొరకు మరియు కార్డులలో చేర్చడానికి మరియు తీసివేయడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ మేరు శ్రీను, గృహ నిర్మాణ శాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




### 25వ వార్డు అభివృద్ధిపై

## శ్వేత పత్రం విడుదల చేయాలి

### సిపిఐ నేత క్యాతరాజు సతీష్ డిమాండ్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**గత ఎన్నికల్లో సిపిఐ బీఫామ్ మీద గెలిచి అభివృద్ధి పేరిట అధికార పార్టీలోకి మారిన 25వ వార్డు మాజీ కౌన్సిలర్ సజ్జనపు స్వామి ఏం అభివృద్ధి చేశాడో ఆ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25 వార్డు ఇంచార్జ్ క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కొమురయ్య భవన్ లో జరిగిన సిపిఐ 25వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ, సిపిఐ బీఫామ్ మీద గెలిచి సంవత్సరం కాకముందే అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ లోకి అభివృద్ధి పేరిట పోయి ఏం అభివృద్ధి చేయకుండా తన అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. కాలనీలోని సమస్యలు పట్టించుకోకుండా ఐదు సంవత్సరాలు గడిపారన్నారు. వార్డులో ఉన్న నీళ్ల సమస్య, అంతర్గత రోడ్ల సమస్య, సెల్ టవర్ ను తొలగించడం, ప్రజల సమస్యలు పట్టిం తరువాయి 2లో

# మెరుగైన వైద్య సేవలు

కొత్త వెంటిలేటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







2 లో




2 లో

# ప్రజావాణికి 156 దరఖాస్తులు

### బిసి రాజకీయ యుద్ధ భేరిని

## విజయవంతం చేయాలి

### ఉమ్మడి వరంగల్ జెఎసి నాయకులు బొనగాని యాదగిరిగౌడ్

**ప్రజాపక్షం/కాజీపేట :** ఫిబ్రవరి 2న లక్ష మందితో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు గౌడ సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ఆ సభకు గౌడలందరు మోకు,ముస్తాదులతో తరలి వచ్చి యుద్ధభేరి మోగిద్దాంమని గౌడ జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కాజీపేట మీడియా పాయింట్ లో తెలంగాణ కల్లు కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జేఏసి నాయకులు బొనగాని యాదగిరిగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్ మార్క రవి గౌడ్ లు హాజరై వారు మాట్లాడుతూ బీసీలలో మన వంతు మనము సాధిద్దాం, యుద్ధ భేరికి నాంది పలుకుదాం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వారసుల సత్తా చాటుదాం అంటూ ముందుకు సాగాలని, పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప, జనం మనది,బలం మనది ఏకమైతే జయం మనదేనని గౌడ సంఘాల జేఏసీ నాయకులన్నారు. చలో గౌడ చలో వరంగల్ అని గౌడ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత రమేష్ గౌడ్,పులి మోహన్ గౌడ్,బుర సురేందర్ గౌడ్, బొల్లికొండ యాదగిరి గౌడ్,వడ్లకొండ రమేష్ గౌడ్,తీగల భారత్ గౌడ్, వల్లల గంగాధర్ గౌడ్, మేడం రాజేందర్ గౌడ్, క్రాంతి గౌడ్,జగన్ గౌడ్,రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి




ప్రజాపక్షం/మహాదేవపూర్: రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి ఎండి సందాని, కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ట్రాన్స్‌పోర్ట్స్,పోలీసు శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్‌వుడ్ పాఠశాల నుండి ప్రధాన కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ట్రాన్స్‌పోర్టు శాఖాధికారి ఎండి సందాని మాట్లాడుతూ రోడ్డుపై నడిచేటప్పుడు, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తాము పాటిస్తూ తమ సన్నిహితులు పాటించేలా అవగాహన కల్పించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే వాహనదారులు పూర్తి ఏకాగ్రత, నిగ్రహంతో వాహనాలు నడపాలని అన్నారు. భారీ వాహనాలు నడిపే వారు తాము చేరే గమ్యాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యం చేరాలనే ఆలోచన బలంగా ఉండాలని ప్రయాణికుల ప్రాణాలు తమ చేతిలో ఉంటాయని గుర్తించాలని అన్నారు. అనంతరం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు మంచి ఆహారపు అలవాట్లను ఉంచుకోవాలని మద్యం త్రాగి వాహనాలు నడపరాదని అన్నారు.ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండి మొబైల్ ఫోను వాడకం,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కలిగి వాటి వల్ల జరిగే అనర్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు గా నియమాలను పటిస్తూ దేశ భవిశ్యత్తుకు ఉపయోగపడేలా ఉన్నతంగా ఎదగాలని అన్నారు. సిఐ రాంచందర్ రావు,ఎస్సై పవన్ కుమార్,అసిస్టెంట్ మోటర్ వాహన ఇన్స్‌పెక్టర్ లు సుందర్ లాల్,శ్రీనివాస్,ట్రైనీ ఎస్సై అమూల్య,పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 156 దరఖాస్తులు

ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 156 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖాస్తులు, డిఆర్డిఓ 15, జిడబ్ల్యు ఎంసి 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు. ఎక్కువగా కుటుంబ సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి , సఖి అధికారికి ఎండార్స్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యదేవి సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డు అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



చుకోవడంలో పూర్తిగా విఫలం అవడం జరిగిందన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పించారో, ఎంత మందికి పెన్షన్లు ఇప్పించారో, నీటి సమస్య తీర్చ దానికి ఎన్ని బోర్లు వేయించారో, ఎన్నిసార్ల వాటర్ ట్యాంకర్లు పంపించారో, ఇవన్నీ కాలనీ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎవరైనా సమస్య చెప్పుకుందామని అనుకుంటే అందుబాటులో లేని పరిస్థితి ప్రజలకు కలిగిందన్నారు. సిపిఐ పార్టీ బి ఫామ్ మీద గెలిచి అప్పటి అధికార పార్టీ టిఆర్ఎస్ లోకి వెళ్లి తర్వాత రమణారెడ్డి ఓడిపోయిన తర్వాత మళ్లీ అధికార పార్టీ కావాలి కనుక కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే. మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. పార్టీలు మారిన మీరు ఏమి అభివృద్ధి చేశారో కాలనీ ప్రజలకు తెలియజేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు సిపిఐ సహాయ కార్యదర్శులు గోనెల తిరుపతి, యాకూబ్ పాషా, వెంకటేశ్వర్లు, శివ, పాష, బిల్ సింగ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అందించిన కొత్త వెంటిలేటర్లను శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వెంటిలేటర్ల ప్రారంభం ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింతగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా 32 లక్షల విలువగల వెంటిలేటర్లు ఇవ్వడం పట్ల అభినందించారు. మన జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి వైద్య సేవలకు ప్రజలు పెదఎత్తున వస్తుంటారని, అత్యవసర వైద్య సేవలకు ఎంఆర్ఐ పరికరం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, 2 నెలల క్రితం వెంటిలేటర్లు ఇవ్వాలని ప్రతిపాదనలు ఇవ్వగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో వెంటిలేటర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవల్లో భాగస్వాములు అయినందుకు అభినందించారు. ఏదేని అత్యవసర సేవలకు వచ్చిన వ్యాధి గ్రస్తులు, ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించడానికి ఈ పరికరాలు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఎంఆర్ఐ పరికరం చాలా అవసరం ఉందని, మంజూరుకు ప్రతిపాదనలు ఇస్తామని బోర్డు నుండి అనుమతి ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు ఐసియూ యూనిట్ ను పరిశీలించి, చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్తులకు అందుతున్న వైద్య సేవల గురించి పేషెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌డిఎఫ్‌సి రీజినల్ హెడ్, వేంకటేశ చల్లవార్ మాట్లాడుతూ, 7గ్రామాలలో పాఠశాలలకు డిజిటల్ తరగతులకు పరికరాలు ఇచ్చామని, 9 మరుగుదొడ్లు, మత్స్యకారులకు బోట్లు, లైఫ్ జాకెట్లు, నెట్లు, సోలార్ లైట్లు ఇచ్చామని సంవత్సరం నుండి ఈ జిల్లాలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ఆర్ నిధులు ఇస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని పరికరాలు ఇచ్చే విధము గా కృషి చేస్తామని తెలిపారు. 140స్వయం సహాయక సంఘాలకు 2 కోట్లు, రైతులకు 6 కోట్లు నిధులు ఇచ్చామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్, హెచ్డిఎఫ్ సి జోనల్ హెడ్ ఎం.కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్, బ్యాంకు మేనేజర్ భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజకీయ యుద్ధభేరి సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పాకాల్ రోడ్డు జంక్షన్‌లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సోమవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం, బిసి ఆధ్వర్యంలో బిసి రాజకీయ యుద్ధభేరి సభ వాల్ పోస్టర్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, బిసి పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిసిల ప్రధాన డిమాండ్స్ అమలు చేయాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 2తేదిన వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో తలపెట్టబోయే బిసి రాజకీయ యుద్ధభేరి సభను అన్ని వర్గాల బిసి ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాకే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి మాట నిలుపుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ వల్ల బిసిల జరిగే అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఐక్యవేదిక బిసి పవర్ జిల్లా ప్రతినిధి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, జాతీయ బిసి సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండు రవి గౌడ్, బిసిపవర్ యువజన నాయకులు గట్టు నాగరాజ్, రాజేష్, గట్ల సందీప్, అంకాల సాగర్, పట్టణ బిసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆదాయ వృద్ధి కోసం యూనియన్ బ్యాంక్

ఆర్ ఎబిడి ఆర్ఓ
వరంగల్ ఇన్‌చార్జి జీవన్ కుమార్



ప్రజాపక్షం/ కమలాపూర్: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆదాయ వృద్ధి కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా యూనియన్ బ్యాంక్ లో మహిళా సంఘాల కోసం అర్హత గల సంఘాలను గుర్తించి ఎక్కువ లోన్ లను అందజేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆర్వో వరంగల్, ఆర్ఏబిడి ఇంచార్జీ జీవన్ కుమార్ మహిళలకు పిలుపునిచ్చారు. కమలాపూర్ మండల కేంద్రం లోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో మహిళా సంఘాలకే ఏపిఎం నారాయణ, కమలాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె. సోముల నాయక్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ లలో మహిళలు తీసుకుంటున్న లోన్ సకాలంలో అందజేయాలని అన్నారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ వడ్డీకి లోన్ సదుపాయాన్ని అందజేస్తున్నామని, గతంలో కంటే మరింత లోను పొందే అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ఇంచార్జీ గోగుల వేణు, యూనియన్ బ్యాంక్ ఆర్డీవో సౌమ్య, కార్యాలయ సిబ్బంది మహేందర్, కుమార్, మమత, శ్రీదేవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగికీ సత్కారం



ప్రజా పక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నగర పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందంను ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగిగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రకటించారు. సొమవారం మండల కేంద్రానికి చెందిన నేతలు సారంగపాణి, పొట్లపల్లి వీరస్వామి, తిరుపతి రెడ్డి, నేదునూరి చిన్న లు సదానందమును సత్కారించారు. సాదానందం తన ఉద్యోగ జీవితంలో ఇంకా చాలా ఎదగాలని ప్రజలకూ ఏంతో సేవా చెస్తారాని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సదానందం ఎక్కడ ఉద్యోగం చేసిన ప్రజల, ప్రభుత్వ, మన్ననలు పొందుతారని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## రైతులను మోసం చేస్తున్న క్రాప్ కేర్ కంపెనీ



ప్రజాపక్షం/టేకుమట్ల: టేకుమట్ల మండలం మందులోనిపల్లి గ్రామంలో మండల రాజిరెడ్డి రైతుకు రైతన్న క్రాప్ కేర్ అనే కంపెనీకి చెందిన సేల్స్ ఆఫీసర్స్ నల్గొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన బొంగు శ్రీలత భర్త శీను అరుణమే నీమ్ ఆయిల్ బయో ప్రోడక్ట్ అని రైతులను నమ్మించి మిర్చి పంటకు ఈ మందు వాడినట్లయితే క్రిమి కీటకాలు నశిస్తాయి అని చెప్పి ప్రజలకు మోసం చేసి నకిలీ మందులు అమ్ముతున్నారు. రైతు గమనించి ఈ విషయం తెలిసిన టేకుమట్ల అగ్రి కల్చర్ ఆఫీసర్ మెరుగు కళ్యాణి కి తెలుపగా అగ్రికల్చర్ ఆఫీసర్ అక్కడికి చేరుకొని సదరు మహిళా దగ్గర మందు లను తీసుకొని పోలీసులకు సమాచారం అందించారు. మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అమాయకపు రైతులను మోసం చేసి వారికి నష్టం వాటిల్లే విధంగా చేసినట్లయితే వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అని హెచ్చరించారు.

## సాధారణ వ్యక్తులు చరిత్ర సృష్టించవచ్చు

ఘనపూర్ ఆపరేషన్ డిఇవై రాంబాబు



ప్రజాపక్షం/జఫర్‌గడ్: సాధారణ వ్యక్తులు చరిత్ర సృష్టించవచ్చని ఘనపూర్ ఆపరేషన్ డీఈ వై రాంబాబు అన్నారు. సోమవారం స్టేషన్‌ఘనపూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు ఘనపూర్ సబ్ ఇంజనీర్ కుమారి హరిత, వినీత్‌రెడ్డి (రాజవరం)తోపాటు సీనియర్ అసిస్టెంట్ ఈఆర్ఓ ఘనపూర్ బోసాని రాజ్‌కుమార్, లైన్ ఇన్స్‌పెక్టర్ (పాలకుర్తి) ఆల్వాల మహేందర్ రెడ్డి, జాఫర్‌గడ్ (తిడుగు) అసిస్టెంట్ లైన్‌మెన్ విఠల రంజిత్‌లకు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ద్వారా ఉత్తమ అవార్డులు అందుకున్న సందర్భంగా ఘనపూర్ డీఈ కార్యాలయంలో డీఈ రాంబాబు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఈ భువనేశ్వరి, కమర్షియల్ ఏఈ నాగలక్ష్మి, జేపిఏ వీరస్వామి, నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చుకేష్, మహేందర్, వెంకటేష్, శ్రీధర్, యుగంధర్, రమణాచారి, దేవిక, షాహీన్, తదితరులు పాల్గొన్నారు.



## అయోడిన్ లోపం , రుగ్మతలు, పౌష్టికాహారం పై అవగాహన సదస్సు

### డిప్యూటీ డిఎంహెచ్ఒ ప్రకాశ్

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట ఎంపిడిఒ కార్యాలయంలో ఐటిసి, ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా ఆశ కార్యకర్తలకు అయోడిన్ లోపం, రుగ్మతలు, పౌష్టికాహారము, ఆవశ్యకత పట్ల అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్ మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్నారన్నారు. మన పెరటి తోటలో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కెఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. దయాకర్ మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల, థైరాయిడ్, గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని, కావున గర్భిణీ స్త్రీ ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని తెలిపారు. ఎంపిడిఓ శ్రీనివాసరావు, రాజేందర్, జయరాజ్, ఎ.వాసంత, సరోజన, నవీన్ చంద్ర, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, నర్సంపేట ఓఆర్‌డబ్లూ ఉషా, కొమ్ముల, చెన్నారావుపేట ఓఆర్‌డబ్ల్యూ విజయకుమార్, ఆశ వర్కర్లకు పాల్గొన్నారు.

## మహాసభను విజయవతం చేయాలి

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హైదరాబాద్‌లో ఈనేల 31న కార్మిక భవన్‌లో కార్మిక సమస్యలపై జరుగు భారీ మహాసభను విజెవంతం చేయాలని బిఎన్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని మల్లక్‌పల్లి గ్రామములో మల్లక్‌పల్లి గ్రామ అధ్యక్షులు గిన్నారపు రవి అధ్యక్షతన గోడపత్రికలను సోమవారం విడుదల చేశారు.ఈసందర్భంగా బిఎన్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడుతూ.కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమా పథకాలను చెందిన లబ్ది నేరుగా లబ్దిదారుల ఖాతాకి బదిలీ చేయాలని కోరారు.గత పది సంత్సరా కాలంలో కార్మిక శాఖలోని నిధులు ఇతర శాఖలోకి మళ్లించడం సరియినది కాదని అన్నారు. కార్మికుల సంక్షేమాని ఎల్ఐసికి అప్పజెప్పడం అత్యంత దారుణమాని అన్నారు. కార్మికుల సమస్యలపై మహాసభను కార్మికుల విజెవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమములో బైరపక కుమార్,'సింగారపు సతీష్,తాటికాయల శంకర్,కుక్కల సది,ఇమ్మనియల్, యాదగిరి, రమేష్, రాజు, మనోజ్, తదితరలు పాల్గోన్నారు.

# పూటకోమాటతో ప్రజలకు మోసం

## ప్రభుత్వ తీరుపై ప్రజాగ్రహం.. ఒత్తిడిలో అధికారులు..

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** స్పష్టత లేని కాంగ్రెస్ పాలనతో ప్రజా తిరుగుబాటు తప్పదని, వాయిదాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకోమాటతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఒత్తిడిలోకి అధికారులు గురవవుతన్నారని బిఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుపై మాట మార్చిన రేవంత్ సర్కార్‌ను ప్రజలు నిలదీయాలన్నారు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులు దాటిన ఇప్పటికీ సంక్షేమ పథకాల అమలుపైన ప్రజలకు స్పష్టత ఇవ్వని ఆ సమర్థ సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపైన తీసుకుంటున్న అస్పష్టమైన విధానాలతో అధికారులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రజలలో ఉద్యోగుల పట్ల గౌరవం తగ్గిపోతుందన్నారు. కేవలం ఒక్క శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రారంభించి 99% మంది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన రేవంత్ సర్కార్ కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకుని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పద్ధతిలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైనా ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. మీరు ప్రారంభించిన పథకాల అమలు పట్ల ప్రజల్లో విశ్వాసం లేదన్నారు. జనవరి 26 నుండి 4 పథకాలు తెలంగాణ ప్రజలందరికీ అందిస్తామని చెప్పి నేడు మాట మార్చిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి 31 వరకు అమలు చేస్తామని చెప్పడం తెలంగాణ ప్రజలను ప్రభుత్వం మోసం చేయడమేనన్నారు. మహిళలు, రైతులు నిరుద్యోగ యువకులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందించాలని, లేనిచో ప్రభుత్వం భవిష్యత్తులో తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయన్నారు.

# అస్తవ్యస్తంగా మండల విద్యావ్యవస్థ

### అక్రమ డిప్యూటేషన్లతో ఉపాధ్యాయులు




**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ప్రభుత్వ విధ్యాను ప్రోత్సహించాల్సిన ఉధ్యోగులే నిబంధనలను ఉల్లంఘింస్తూ ఉపాధ్యాయులను అక్రమ డిప్యూటేషన్లు వేస్తు విధ్యా వ్యవస్థను ఆస్తవ్యస్తంగా తయారు చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది . వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడేపల్లి జిల్లా పరిషత్తు పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో 12 పాఠశాలు ఉన్నాయి . అందులో ప్రదానంగా 5 పాఠశాలైన గొల్లపల్లి ,రామారావుతండ ,లక్ష్మి తండ ,లైన్‌తండ ,బజ్జుతండ పాఠశాలు మూత పడ్డాయి . గొల్లపల్లి పాఠశాల మూత పడటంతో అక్కడ పని చేసే ఉపాధ్యాయ దంపతులు శనిగరం ,బోల్లోనిపల్లి గ్రామాల పాఠశాలకు జిల్లా ఉన్నత అధికారుల అనుమతితో వెల్లి ఆ గ్రామాలకు కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించడంతో అక్కడ పని చేసే ఉపాధ్యాయులు ఎక్కడ పని చేస్తున్నారో తెలియకుండా పోయిందని గొల్లపల్లి గ్రామస్థులు చెబుతున్నారు . మేడేపల్లి జిల్లా పరిషత్తు కాంప్లెక్స్ పాఠశాల ప్రదానోపాధ్యాయున్ని వివరణ అడుగగా అర్డర్‌పై శనిగరం ,బోల్లోనిపల్లి గ్రామానికి వెళ్ళినట్లు చెప్పినారు . కానీ అక్కడ పని చేయకుండా అధికారుల అనుమతి లేకుండా రేలకుంట ,ముచ్చింపుల గ్రామ పాఠశాలలో పని చేస్తున్నట్లు మండల ఇంచార్జ్ విధ్యాశాఖ అధికారి అంబి వసంత తెలిపారు .

కాంప్లెక్స్ పాఠశాల ప్రదానోపాధ్యాయుని పని తీరుపై జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని ఉపాధ్యాయ వర్గాలు కోరుతున్నాయి .

# మహిళలకు ఆటల పోటీలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఉచిత మగ్గం, టైలరింగ్ నేర్చుకునే మహిళలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో నిర్వహించారు. గెలుపొందిన మహిళకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌బీఐ మేనేజర్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్థిక స్వావలంబనతో పాటు మహిళాసాధికరితలో కూడా మహిళలు ఎదిగి పోతున్నారని, అలాగే మనం ఆరోగ్యంగా ఉండాలంటే మనకు నిత్య కృత్యాల్లో భాగంగా ఏదో ఒక ఆట అడాల్సిందేనని, పోటీలు కూడా అవసరమే అని అన్నారు. నేటి స్త్రీలు పొదుపు, వ్యాపార పెట్టుబడికి సహాయం పొందడం, తిరిగి చెల్లించడంతో ఆర్థిక ప్రగతి పెరిగి సమాజంలో పేదరికం నిర్మూలించడంతో కుటుంబాలు, గ్రామాలు, రాష్ట్రాలు, దేశాభివృద్ధి పథంలో నడుస్తున్నదన్నారు. ప్రతిభ, ఎఫ్ఎంఎం సేవా సంస్థలు అందించే ఉచిత నైపుణ్య శిక్షణతో ఉపాధి పొంది కుటుంబ పోషణలో పురుషులతో సమానంగా స్త్రీలు ఎదిగి పోవచ్చు అన్నారు. ఇంకా పెద్ద వ్యాపారాలు చేయడానికి ఎస్‌బీఐ వారిఆర్‌సెట్టి శిక్షణా సంస్థలో మీకు ఇష్టమున్న శిక్షణ పొంది, మా ఎస్ బీ ఐ ద్వారా ఆర్థిక సహాయం పొందడానికి మేము అవకాశం ఇస్తామని అన్నారు. అలాగే దురదృష్ట వశాత్తూ ఇంటి పెద్ద కు ప్రమాద వశాత్తూ ఏమైనా జరిగితే ఆయా కుటుంబాలకు కోటి రూపాయల భీమా సదుపాయం పొందడానికి కేవలం రూ.450/ మాత్రమే చెల్లించితే సరిపోతుందని ఈ బీమా మీ కుటుంబానికి ధీమా ఇస్తుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో సిడిపిడిఓ మధురిమ, ఫారెస్ట్ అసిస్టెంట్ రేంజ్ ఆఫీసర్ రీనా, అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, స్టేట్ కంజ్యూమర్ ఫోరం ఉపాధ్యక్షుడు ఠాకూర్ రతన్ సింగ్,హనుమకొండ విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాసు, సర్వేశం,శ్రీనివాస్ రెడ్డి,స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జెంకి ప్రభాకర్,విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం,అసిస్టెంట్ సీడీపీఓ , ఫిజికల్ డైరెక్టర్ నాడెం సాంబయ్య ,ట్రైనర్ లు నాడేం లక్ష్మి, గిరగాని శ్వేత, అనిత, కొయ్యడి సరళ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి పంట సాగుపై సిడిని ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం /వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మిర్చి పంట సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించటానికి పాటల రూపంలో రూపొందించిన సిడిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, డిపిఆర్ఒ అయ్యుబ్ అలీ, అడిషనల్ పిఆర్ఒ ప్రేమలత, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సంగీతలక్ష్మి , తెలంగాణ సాంస్కృతిక సారథి బృంద నాయకులు నెల్లుట్ల సుమన్, జూపాక శివ, తాళ్ళ సునిల్, టి.ఎస్.ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మన్ననలు పొందిన కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కౌన్సిలర్ గా 22వ వార్డు ప్రజల మన్ననలు వేముల సాంబయ్య గౌడ్ పొందారని విజ్ డమ్ స్కూల్ డైరెక్టర్ జావేద్ అన్నారు. నర్సంపేట ప్రభుత్వ బాలుర పాఠశాల 1992 బ్యాచ్ కు చెందిన మిత్రుల బృందం 22వ డివిజన్ కౌన్సిలర్, నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ఐదు సంవత్సరాల పదవీకాలం ముగిసిన సందర్భంగా సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రుల బృందం విజ్ డమ్ స్కూల్ కరస్పాండెంట్ జహంగీర్, పాత్ ఫైండర్ స్కూల్ కరస్పాండెంట్ గోనెల బిక్షపతి మాట్లాడుతూ సాంబయ్య గౌడ్ ప్రజా ప్రతినిధి అయినప్పటికీ ప్రజలకు తలలో నాలికలా మెదిలేవాడని, అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని, 92 ఎస్ఎస్‌సి బ్యాచ్ కు సంబంధించిన మిత్రులందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉన్నాడని, ఆపదలో కలిసి నడిచాడని, ఐదేళ్ల కాలంలో మంచి ప్రవర్తనతో అతనికి సహకరించి గెలిపించిన వారికి మంచి పేరు వచ్చే విధంగా నడుచుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద ప్రకాష్, జినుకల రాజు, మురళీధర్ రెడ్డి, దూదిమట్ల మల్లికార్జున్, కంచు రవి, రాంగోపాల్, సంగెపు రమేష్, సౌరపు జనార్ధన్, మడూరి విటల్, గంధం సంతోష్, గుంటి చక్రపాణి, కొల్లూరి శ్యామ్, ఎండి మహమ్మద్, కిరణ్, తాళ్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అధికారికి పిఆర్టీయు సన్మానం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రాజును జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి రిపబ్లిక్ డే ఉత్సవాల్లో మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండల పిఆర్‌టియు టిఎస్ శాఖ అధ్యక్షుడు అడిచెర్ల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎంపిడివొను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బండి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల సతేంద్రం పావుశెట్టి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిషోర్ బాబు, మండల కార్యదర్శి పోతునూరి రమేష్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బానోతు రాజేందర్ నరేష్, దళిత ఉపాధ్యాయ సంఘం నాయకులు జనగాం బాబురావు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు పదివేల వేతనం ఇవ్వాలి

### మిడ్ డే మిల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ వినతి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన వర్కర్స్ కు పదివేల వేతనం ఇవ్వాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ (యూనియన్ ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి సుగుణ డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఇఒ రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సుగుణ మాట్లాడుతూ, నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కోడిగుడ్ల ధరలను పెంచాలని లేదా ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. అట్లాగే ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు 25 రూపాయలు చెల్లించాలని కోరారు. వంట కార్మికులను తొలగించకుండా జీవో అమలు చేయాలని, వంట సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, స్వరూప, మల్లమ్మ, పద్మ, ప్రమీల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొట్లపల్లి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సైబేదారిలోని రెడ్ క్రాస్‌లో రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్‌లో చైర్మన్, పాలకవర్గసభ్యులు పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసినారు. రెడ్ క్రాస్ చైర్మన్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, మాట్లాడుతూ పొట్లపల్లి శ్రీనివాస్ రావు స్వతహాగా కవి, లయన్స్ ఇంటర్నేషనల్ పి. డి. జి. గ్యాట్ అడ్వైసర్,హనుమకొం డ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గ సభ్యులుగా కొనసాగుతూ అనేక సేవ కార్యక్రమాలలో ముందుంటారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ యమ్. ఎ. ఖలీమ్ మరణాంతరం అతనికి సంబందించిన ప్రోవిడెంట్ ఫండ్ ఐదు లక్షల యాబై వేళా రూపాయలు తన ఇద్దరి పిల్లల పేర్లమీద రెండు లక్షల రూపాయల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్లు చైర్మన్, పాలకవర్గం చేతులమీదుగా తన కుటుంబానికి అందచేసినారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి సమస్యలకు పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 89 దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాంచద్రునాయక్ సారధ్యంలోనే అభివృద్ధి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల శ్రీరంగారెడ్డి



**ప్రజాపక్షం/మరిపెడ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీనులకు న్యాయం చేకూరుతుందని, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ సారధ్యంలోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల శ్రీరంగారెడ్డి అన్నారు. మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన 60మందికి పైగా వివిధ పార్టీల కార్యకర్తలు ఆయన స్వగృహంలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరంగారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సారధ్యంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ మందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుతపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డు పథకాలను నిరుపేదలకు నిజమైన అర్హులకు చేకూర్చాలని, పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరువదని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి మధుసూదన్, ఉపాధ్యక్షుడు అర్వపల్లి బిక్షం, మాజీ సర్పంచ్ అనూష వెంకన్న, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యుపిఎస్ వద్దు ఒపిస్ ముద్దు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షుడు మనుజేందర్ రెడ్డి అన్నారు. సిపిఎస్ రద్దుచేసి యుపిఎస్ కాకుండా ఓల్డ్ పెన్షన్స్ స్కీం అమలు చేయాలని కోరుతూ పిఆర్‌టియు టీస్‌ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మనుజేందర్ రెడ్డి, అశోక్ లు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్, యుపిఎస్ పెన్షన్స్ అందించాలని చూస్తున్నాయని అలా చేస్తే ఉద్యోగం ఉపాధ్యాయులు నష్టపోతారని అన్నారు. సిపిఎస్ యుపిఎస్ కాకుండ ఓపిఎస్ పెన్షన్ స్కీం అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులను మోసం చేసేందుకే యుపిఎస్

### పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు రమేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/మరిపెడ :** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి యూనిఫైడ్ పింఛన్ స్కీమ్‌అమలు చేయడం ఉద్యోగులను మరోసారి మోసం చేయడమేనని పిఆర్‌టియు టిఎస్ మరిపెడ మండల అధ్యక్ష,కార్యదర్శులు కీసర రమేష్‌రెడ్డి, లింగాల మహేష్‌గౌడ్ అన్నారు. యూపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మరిపెడ తహసీల్దార్ డి సైదులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ వసూలు చేసి పింఛన్ అమలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా అమలు చేసే యూపిఎస్ విధానంతో ఇప్పటివరకూ కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ రూపంలో యన్‌పిఎస్ ట్రస్ట్ ద్వారా జమ అయిన రూ.10.5లక్షల కోట్ల నిధులు కార్పోరేట్ చేతుల్లోకి వెళ్ళనున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్టాక్ మార్కెట్ ద్వారానే ఉద్యోగి భవితవ్యాన్ని నిర్ణయించే యూపిఎస్ విధానం సరికాదన్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లింగయ్య, సునీల్ కుమార్, దత్తప్రసాద్, కరుణాకర్, క్రిష్ణారెడ్డి, నామా విజయ్‌కుమార్, రవి, హరి, లెనిన్, శ్రీను, మురళీ, ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిహెచ్‌ఓ డాక్టర్ రామ్మూర్తికి ప్రశంసాపత్రం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి డిసిహెచ్‌ఓ, సూపరిండెంట్ డాక్టర్ రామ్మూర్తి ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకుగాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిహెచ్‌ఒ, సూపరిండెంట్ డాక్టర్ రామ్మూర్తిని పలువురు వైద్య, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె దవాఖానలు

### వృథా అవుతున్న ప్రజల సొమ్ము
### బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి



**ప్రజాపక్షం/మంగపేట :** పల్లెల్లో పెట్టిన పల్లె దవఖానలు పడకెత్తాయి. వాటిని పట్టించుకునే వారు కరువయ్యారని మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అప్పటి బిఆర్ఎస్ పార్టీ అదినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉండి రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పట్టణాల ఆసుపత్రికి వెళ్ళి ఇళ్లు గుల్ల చేసుకుంటున్నారని పల్లె పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించి తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పల్లెల్లో పల్లె దవఖాన అనే పథకం తీసుకువచ్చి ఆసుపత్రికి అయ్యే ఖర్చు రూపాయలు వెంటనే విడుదల చేసి ప్రభుత్వ స్థలాలలో ఆసుపత్రి భవనాలు కట్టించారని, అందులో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసి అనుభవం ఉన్న డాక్టర్లను పంపి పల్లెల్లో ఉండే పేద ప్రజలకు పట్టణ ప్రయివేట్ ఆసుపత్రిలో మాదిరిగా ధీటుగా మెరుగైన వైద్యం పల్లెలలోనే అందించాలని దృఢ సంకల్పం చేసి అభివృద్ధి చేసి కొనసాగిస్తే తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీ పతకాలు అని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతులకు రుణమాఫీ పూర్తి చేయలేదని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా మహిళలకు నెలకు రూ.2వేలు ఇవ్వలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల మాది ప్రజా ప్రభుత్వం మా పథకాలతో రాష్ట్రం వెలుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని సీట్లు గెలుస్తామని గెలవాలని చెప్పుకునే సమయం ఉంది కానీ ప్రజల గురించి ఆలోచించే సమయం లేకపోయే ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఏమిటని ఏ విధంగా నడుస్తున్నాయి, రాష్ట్ర ప్రజలు మాకు ఒక్కసారి అధికారం ఇచ్చారు, మా కర్తవ్యం ఏమిటి ఒక్కసారి ఆలోచన చెయ్యాలని, దేశంలో ప్రతి పౌరుడు విద్య, వైద్యం గురించి ఆలోచిస్తాడు, పల్లెల్లో పల్లె దవాఖాన నిర్మిస్తే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, ఆసుపత్రికి డాక్టర్ నర్సులు, ఆశా వర్కర్లు సరైన సమయంలో వస్తున్నారా వెళుతున్నారా రోగులు మందులు సరైన సమయంలో అందుతున్నాయా లేవా మలేరియా, డెంగ్యూ, క్షయ, టిబి రోగులకు ఆసుపత్రిలో మందులు ఉన్నాయా రోగి బాధితులకు మందులు సమయానికి అందుతున్నాయా వీటిని సంరక్షించే వారు లేరు, రోగులు ఆసుపత్రికి వెళితే మందులు లేవని, మెడికల్ టెస్టింగ్ కిట్లు లేవు, ప్రభుత్వం నుండి సరైన సమయంలో మందులు రావడం లేదని సిబ్బంది రోగులకు చెబుతున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ జిల్లా మెడికల్ అధికారులు పల్లె దవాఖానల పైన దృష్టి పెట్టి ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని పూర్వ వైభవం తీసుకురావాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏకీకృత పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా పిఆర్‌టియు టిఎస్ నిరసనలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్)కు వ్యతిరేకంగా పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో సోమవారం నిరసనలు చేపట్టారు. పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ సిపిఎస్ ఉద్యోగులందరికీ మేనిఫెస్టోలో సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేసేవిధంగా ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ మండల డిప్యూటి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్‌లను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సిఎం మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని, సిపిఎస్ రద్దయి ఓపిఎస్ సాధించేవరకూ పిఆర్‌టియు ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే చట్టాలు, సంస్కరణలు తీసుకొస్తే పోరాటం మరింత ఉధృతం చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు గెజిట్ ప్రకటించి మరింత నష్టాన్ని చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్న తీరును పిఆర్‌టియు టిఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ శ్రేణులు తహసీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలతో సంఘ మండల అధ్యక్షులు భూక్య రాంజీనాయక్, ప్రధాన కార్యదర్శి కాపరబోయిన సుజాత, ఎఐఎఫ్‌టిఓ ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర అసోసియేట్ గీత, మండల అసోసియేట్ నాగరాజు, మహిళా ఉపాధ్యక్షురాలు కౌసల్య, ఉపాధ్యక్షులు విజయ్, కార్యదర్శి మధు, శంకర్, భోజన్ నాయక్, సత్యశంకర్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, బాలు, విజయ్, ఖలీమ్, పరమాత్మచారి, రోష కృష్ణ, సరిత, వాణి, రమాదేవి, మమత, హైమావతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

**గూడూరులో...** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ యుపిఎస్ విధానాన్ని ఎంపిక చేసుకోవద్దని డిమాండ్ చేస్తూ గూడూరు మండల తహసీల్దారు శ్వేతకు పిఆర్‌టియు టిఎస్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. సంఘ మండల అధ్యక్షుడు సోనాబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీంలో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీ విధానాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1నుండి ప్రవేశపెట్టడం జరిగిందని, భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ దీన్ని మలు చేయాలని ముందుకు వెళ్ళడం సరైంది కాదన్నారు. పిఆర్‌టియు టిఎస్ జిల్లా కార్యదర్శి పొగరు కమలాకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మనుగొండ రమేష్, నీలం రమేష్, మండల మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సిహెచ్ అనిత, మంచోజ్ మనోహర్, సీనియర్ ఉపాధ్యాయులు మాటేటి శ్రీధర్, యాప వెంకటయ్య పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సందీప్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జాఫర్‌గడ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జాఫర్‌గడ్ గ్రామానికి చెందిన సందీప్‌ను ఎన్నుకోవడం జరిగిందని యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంపీ కడియం కావ్యకు, రాష్ట్ర అద్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, జిల్లా అద్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి, జిల్లా నాయకులు రాజేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ఇతర నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా కృషి చేస్తానన్నారు.

## మట్టి తవ్వకాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని భీమవరం ఇసుక ర్యాంపుకు రహదారి నిర్మించేందుకు అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్‌కు బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమార్కులు పకృతి సంపదను కొల్లగొడుతూ ప్రభుత్వానికి వేలాది రూపాయల నష్టం తీసుకొస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్, ఎడి మైనింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి




**ప్రజాపక్షం/వాజేడు :** కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయి సిపిఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రద్దు చేసి దాని స్థానంలో యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ వాజేడు తాహసిల్దార్ కు టిఆర్టియు టీఎస్ వాజేడు మండల మండల అధ్యక్షుడు పోరాక్ స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం మెమొరండం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు కావలసిన (ఓల్డ్ పెన్షన్ స్కీం) ఓపిఎస్ ను పునర్దరించాలని ఉద్యోగి తన పదవి విరమణ అనంతరం పెన్షన్ తీసుకుని సంతోషంగా గడిపే విధంగా ఉండాలని రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు, పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, ములుగు జిల్లా ఎన్నికల కన్వీనర్ కంచు ప్రభాకర్, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి ఆక దామోదర్, మండల సెక్రెటరీ నునావత్ రాజేష్, సంతోష్, చంద్రశేఖర్, పొరిక రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ అంతం పిఆర్‌టియు పంతం

### ధూల్మిట్ట మండల పిఆర్‌టియు టిఎస్ ధూల్మిట్ట మండల అధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూళిమిట్ట :** కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ నుండి యుపిఎస్‌కు మార్చే విధానాన్ని మానుకొని, పాత పెన్షన్ విధాన్నాన్ని ప్రవేశపెట్టాలని పిఆర్‌టియు టిఎస్ ధూల్మిట్ట మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రీనివాస్ రెడ్డిలు డిమాండ్ చేశారు. ధూల్మిట్ట మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యలయంలో స్థానిక నాయకత్వంతో కలసి తహశీల్దార్ సింహాచలం మధుసూదన్‌కు మెమొరాండం అందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర బాధ్యులు చిలుక వెంకటయ్య, సిద్దిపేట జిల్లా మరియు ధూల్మిట్ట మండల బాధ్యులు నాగరాజు, నరేష్, భాస్కర్, సురేందర్‌రెడ్డి, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నికలు ఎన్నిక కాళేశ్వరం లో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో నూతన అధ్యక్షులు సెగ్గం సిద్దు, ఉపాధ్యక్షులు కోల రాజమల్లు, ప్రధాన కార్యదర్శి కెక్కర్ల శ్రీనువాస్, సహాయ కార్యదర్శి చాగర్ల రమేష్, కోశాధికారిగా ఎల్ మధుసూదన్, కార్యవర్గ సభ్యులు గా కె.సాంబశివ రావు, పెరుమాండ్ల చంద్రమౌళి, గండి శ్రీనివాస్, మంగలపెల్లి తిరుపతిలను నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు అధ్యక్ష పదవి కి ఎన్నుకున్న కాంట్రాక్టర్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానని సిద్దు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. (




## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల :** కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం కు బదులుగా ప్రవేశపెట్టిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్ ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు ఎండి హకీమ్, మండల ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం టేమవారం తహసిల్దార్ విజయలక్ష్మి కి పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి హకీమ్, ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మియాపురం జగన్నాధం, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కలాల ముత్యంరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు వరికోలు ఉమాదేవి, మండల కార్యదర్శి సంగినేని పృథ్వీ రాజ్, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి తనయుడు రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజా రామ్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ఈ వేడుకలలో రాజారాం మోహన్ రెడ్డి తల్లిదండ్రులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. రామ్మోహన్ రెడ్డి జన్మదిన నీ పురస్కరించుకొని రాయపర్తి పోలీస్ సిబ్బందికి మండల కేందర్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం ఒక లక్ష రూపాయల చెక్కును పోలీసులకు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతు మండల కేంద్రంలో మహిళల రక్షణ కోసం అలాగే అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన కూడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. తొర్రూర్ ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యుత్ అధ్యక్షులు బొమ్మర కళ్యాణ్ గౌడ్, మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఈరెడ్డి నర్సింహ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎండి ఉస్మాన్, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నరసయ్య, మచ్చ నీలయ్య, మచ్చ రమేష్, గారే బిక్షపతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరకిషన్ రెడ్డి సహకారంతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, రేవూరి రమణారెడ్డి సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్స్‌ను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, కస్తూర్బాగాంధి విద్యాలయంలో విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, గోలి పెద్ద ఉప్పల్‌రెడ్డి, పట్టాభి రాంరెడ్డి, ఈదునూరి వీరారెడ్డి, రాజు, చిన్న ఉప్పల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజల అభీష్టం మేరకు పాలకూలం అవుతామని, ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. రాబోయే మున్సిపల్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో టిఆర్ఎస్ జండా ఎగరవేయాలని టిఆర్ఎస్ నాయకులకు సూచించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షతన భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిలర్ కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపల్ పట్టణ ప్రజలు కౌన్సిలర్ గా గెలిపించారు. వాటిల్లో ఉన్న సమస్యలను మాకు సాధ్యమైనంత మేరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు స్మశాన వాటికలకు వార్డులను అభివృద్ధి చేశామనీ, ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటాము అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూకు గ్రామంగా కు గ్రామంగా భూపాలపల్లి ని ము న్సిపాలిటీ గా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి అన్నారు. ముఖ్యంగా మిషన్ ద్వారా భూపాలపల్లి నీటి కొరత ను తొలగించామని అన్నారు. కౌన్సిలర్లు అందరూ పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకున్నారని అన్నారు. శాశ్వతం కాదని పదవులు ఉన్నాం లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, భూపాలపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట రాణి సిద్దు,మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పిఏసిఏస్ చైర్మన్ మేకల సంపత్,మాజీ కౌన్సిలర్లు తాజా మాజీ కౌన్సిలర్సు ఆకుదారి మమత, ఎడ్ల మౌనిక, ము న్సిపల్ ఫోర్ లీడర్ నూనె రాజు, బద్ది సమయ్య, కవిత జు మ్మలాల్, మంగళపల్లి తిరుపతి, ధార పూలమ్మ, ముం జంపల్లి మురళి, నాగుల శిరీష దేవేందర్ రెడ్డి, రవి, మే కల రజిత, దొంగల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ వాడలో దొడ్డి కొమురయ్య విగ్రహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జీవితం స్పూర్తి దాయకం అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మండల ప్రజలందరికి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిణి అస్మాకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కాటారం:** మండలంలో వ్యవసాయ అధికారిగా అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని రేగుల గూడెం,గంగారం రైతులు శాలువాలతో సత్కరించి ఘణంగా సన్మానించారు.అనంతరం వ్యాసాయ అధికారిణి అస్మ మాట్లాడుతూ రైతులు తనను అభినందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు కిష్టయ్య, గంట్ల పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యూపీఎస్ (యునైటెడ్ పెన్షన్ స్కీం) జీవోను రద్దు చేయాలంటూ పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు పరిపూర్ణచారి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం వద్ద పీఆర్టీయూ నాయకులంతా కలిసి సీపీఎస్‌కు బదులుగా ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీం) విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తహశిల్దార్ మహ్మద్ మోసిన్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పరిపూర్ణచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్ సీమ్కంలో చేరొద్దని చెప్పడంతో తమంతా యూపీఎస్ స్కీంను వ్యతిరేకించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓపీఎస్ స్కీంను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు సురేష్, రవీందర్, జయకృష్ణ, అజేందర్, శ్రీధర్‌గౌడ్, కమలాకర్, ప్రభాకర్, కవిత, రజిని, రేణుక, రజిత , పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు దొందు దొందే



**ప్రజాపక్షం/టేకుమట్ల:** ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, పదేళ్ల పాలించిన టిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తూనే ఉందని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం టేమవారం మండలం లోని ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల అభివృద్ధిని విస్మర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సార్వత్రిక ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలు ఇచ్చి సంవత్సరకాలం గడిచినా వాటిని అమలు పరచడంలో విఫలమైందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ దాన్ని అమలు చేయడంలో రైతన్నలకు అన్యాయం చేసిందన్నారు. కొంతమంది రైతులకు రుణమాఫీ కాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని పూర్తిస్థాయిలో అమలు పరచడంలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉందన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటనలు చేశారని ప్రస్తుతం మాట తప్పడం సరైంది కాదు అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం చేయూత తదితర ప్రభుత్వం అమలు చేయబోయే పథకాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఏ ఒక్క పథకం కూడా అమలు జరగడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి , పీఎం ఆవాస్ యోజన, ప్రధానమంత్రి జ్యోతి భీమా యోజన ,జీవన రక్ష బీమా యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, పీఎం ముద్ర యోజన, జన్ ధన్ ఉజ్వల భారత్, స్వచ్ఛభారత్,మిషన్ డిజిటల్ ఇండియా, మిషన్ అటల్, పెన్షన్ యోజన పంటల భీమా పథకం తదితర అనేక సంక్షేమ ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేస్తూ ప్రజలకు అన్ని విధాల బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. 2027 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి, మండల నాయకులు చిట్యాల విజయ్ కుమార్, బూత్ అధ్యక్షులు సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ గ్రామంలో సిఆర్పీల సర్వే



**ప్రజాపక్షం/హాసన్‌పర్తి:** హనుమ కొండ జిల్లా హాసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులో సోమవారం ఓఎస్సీ సర్వే నిర్వహించగా ఆర్బిట్ పాఠశాల సమీపంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలలో చత్తీస్గఢ్ నుండి వచ్చిన నలుగురు పిల్లలను గుర్తించి సమీక్ష సమీప ఎంపిపిఎస్ ఎల్లాపూర్ పాఠశాలలోచేర్పించడం జరిగింది. ఇటుక బట్టి ఇంచార్జ్ కి ప్రతిరోజు పిల్లల్ని పాఠశాలకు తీసుకొచ్చి చేర్పించే బాధ్యత మీదేనని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ మండలంలో ఉన్నటువంటి ఇంకా ఎవరైనా బడి బయట పిల్లలు ఉన్నట్లయితే సమాచారం ఇవ్వగలరని, ఆరు నుండి 14 సంవత్సరముల పిల్లలు, 15 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు తప్పకుండా విద్యాభ్యాసం చేస్తూ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో సీఆర్పీలు రాజకుమార్, రమేష్, ఎల్లాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పింకేష్‌కుమార్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పురపాలిక అదనపు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను నియమించగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు కమీషనర్‌కు స్వాగతం పలికి శాలువాతాతో సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పింకేష్‌కుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధి కోసం అందరు కష్టపడి పనిచేయాలన్నారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లుతో పాటు మిగతా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక అధికారిని కలిశారు. వారితో మున్సిపాల్టీలో ఉన్న సమస్యలపై సమీక్ష నిర్వయించారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రానికి చెందిన మోతె జాను ఇటీవలే మరణించగా వారికుటుంబాన్ని గత ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర సెక్రెటరి,వరంగల్ మాజీ కుడాడైరెక్టర్ బిల్ల యాదగిరి సోమవారం సందర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారికుటుంబసభ్యులను ఓదార్చి వారికుటుంబానికి భరోసనిచ్చి 50 బియ్యాన్ని అందించారు కార్యక్రమంలో పద్మశాలి కులసంఘసభ్యులు,కాంగ్రేస్‌పార్టీనాయకులు,యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో గొల్లపల్లి యువత

**ప్రజాపక్షం /కొండాపూర్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి గ్రామంలో యువకులు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. 60 మంది క్రీడాకారులు 7 టీములుగా ఏర్పడి పోటీ పడ్డారు. ఫైనల్లో విన్నర్‌గా శివాజీ టీం రన్నర్‌గా గల టీంలు నిలిచాయి. ప్రతిభ కనబరిచి విన్నర్ ,రన్నర్‌గా గెలిచిన జట్లకు రూ ఐదు వేలు, మూడు వేలతో పాటు ట్రోపిలను అందజేశారు. గొల్లపల్లి యువకులు క్రికెట్ ,వాలీబాల్ వరుస టోర్నమెంట్లు నిర్వహించి క్రీడల్లో రాణిస్తున్నారు.

# టిజిఒల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆవిష్కరించారు.సోమవారం సాయంత్రం టిజీవో భవన్లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమ ఫలాలను పేదలకు అందించడం కోసం చిత్త శుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు, హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేందుకు అధికారులందరి సహకారం అందించాలన్నారు. జిల్లాలోని అధికారులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు. టిజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న పెద్ద సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అని అందులో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, వారందరి సహకారం ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృధి, సంక్షేమ పతకాలను జిల్లా కలెక్టర్ మార్గదర్శనంలో ప్రజలకు చేరవేసేందుకు టిజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని అధికారులు ఏ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస రావు, జిల్లా ఆర్టీవో రమేష్ రాథోడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శీను, సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు కోలా రాజేష్, కిరణ్మయి, అస్నాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ 27 ఎంసిఐ 08ఎ : గనిని పరిశీలిస్తున్న నాయకులు

## ఉపరితల గనిని సందర్శించిన గుర్తింపు సంఘం నాయకులు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఉపరితల గనిని గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియుసి) యూనియన్ నాయకులు సోమవారం సందర్శించారు. అన్ని శాఖలలోని కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదాలు మాట్లాడుతూ ఏరియాలోని ఉపరితల గనుల లో పనిచేస్తున్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్, సిహెచ్‌పి సెక్షన్ లను వేరు చేయాలని, ఎలక్ట్రిషన్, ఫిట్టర్, సూపర్వైజర్ల కొరత ఉందని కార్మికులకు సరిపడా షెడ్స్ లేవని వెంటనే నిర్మించాలని అన్నారు. కార్మికులకు సరిపడ ప్లేడేలను మంజూరు చేయాలని తదితర సమస్యలపై ఓపెన్ కాస్ట్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఫిట్ కార్యదర్శి మోతే లచ్చన్న, బ్రాంచ్ నాయకులు గండి సతీష్ ,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు ఆళ్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, దుబాల రవి పాల్గొన్నారు.

## ఉత్తమ వలంటీర్‌గా ఉప్పులేటి గోపిక

**ప్రజాపక్షం/మందమర్రి:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి గోపిక ఉత్తమ వాలంటీర్ గా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పట్టణంలోని శ్రీపతి నగర్ లో అక్షరాస్యత కేంద్రం, ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసి కోఆర్డినేటర్ గా సేవలందిస్తూ వయోజన మహిళలు విద్య నేర్చుకునేలా ప్రోత్సహించడమే కాకుండా మహిళా సాధికారత కోసం ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తున్నందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ ప్రశంస పత్రం అందుకున్నారు.

# విఓఎలకు కనీస వేతనం ఇవ్వాలి

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి



**ప్రజాపక్షం / నర్సంపేట :** గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సంఘాల బలోపేతానికి మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఉపయోగపడుతున్న వివో ఏలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని వివోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి ప్రభుత్వాన్ని కోరారు. వివోఏ ల వరంగల్ జిల్లా కమిటీ సమావేశం గ్రీన్ రిసార్ట్‌లో జిల్లా అధ్యక్షుడు పోలదాసరి దాసరి రమేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ విధి నిర్వహణలో పని ఒత్తిడికి గురై అనేకమంది వివోఏలు అనారోగ్య పాలై, ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అట్టి కుటుంబం వీధిపాలవుతుందని ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, వివోఎల్‌కి ఐడి కార్డులు ఇవ్వాలని, యూనిఫార్మ్స్ ఫార్మల్ గా రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఉండేలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని ప్రకటనలకే పరిమితం అయిందని మహిళలు చైతన్యపరిచి ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతున్న వివో ఏలకే కనీస వేతనం లేనప్పుడు మహిళలను కోటీశ్వరులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రతి మహిళ కు 2500 గౌరవ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలులో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కరుణ, జిల్లా కోశాధికారి ఏకాంబరం, జిల్లా కమిటీ సభ్యులు యాకస్వామి, రాధిక, రాణి, మహేందర్ ,శ్రీలత, నిర్మల, స్రవంతి, లక్ష్మ ణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసిపై అపోహలు వద్దు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఆర్‌టిసి పై ఎటువంటి అపోహలు వద్దని డిపో మేనేజర్ ఉద్యోగులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిపో ఆవరణలో ప్రమాద రహిత మాసోత్సవాల సందర్భంగా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టిజిఎస్ ఆర్‌టిసి వాస్తవ పరిస్థితులను వివరించారు. మూడేళ్లలో టిజిఎస్ ఆర్‌టిసిలో విప్లవాత్మక మార్పులను సంస్థ తీసుకువచ్చిందని, సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నుంచి ప్రతి నెల ఒకటో తేదినే జీతాలను అందజేసే స్థితికి సంస్థ ఎదిగిందని గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల డిపోలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, ఈ దుష్ప్రచారాన్ని అసలే నమ్మొద్దని సూచించారు. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితే ఉండదని, ఈ విషయంలో ఉద్యోగులకు అపోహ, ఆందోళన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల 3038 పోస్టుల భర్తీకి అనుమతి కూడా ఇచ్చిందని, అందులో 2000 డ్రైవర్ పోస్టులున్నాయన్నారు. వాటన్నింటికి నియామక ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే ఆ పోస్టులు భర్తీ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత రవాణా సదుపాయ పథకం ఆర్‌టిసికి ఒక వరంలా మారిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ ఉదయ్, టిఐ భారతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామపంచాయతీలోని గోల్కొండ పోచమల్లు రేకుల ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గురైంది. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న బంగారం, పిల్లల స్టడీ సర్టిఫికెట్స్, పాస్ పోర్ట్, నగదు ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇంట్లో సామాగ్రి కాలిపోయాయని సుమారుగా వాటి విలువ ఆరు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎంఆర్ఓ రాజ్ మనోహర్ రెడ్డి బాధితునికి ప్రభుత్వం నుండి రావలసిన తక్షణ సాయం వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4 నుంచి 6వరకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని దివ్యాంగులకు వయోవృద్ధులకు అలింకో, హైధరాబాద్ వారి సహకారంతో ఫిబ్రవరి 4వ తేదీ నుండి 6వ తేదీవరకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తలెఇపారు. కావున దివ్యాంగులు, వయోవృద్ధులు వినియోగించుకోవాలన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యాబోధనలో ఉండాలి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికి మన సంస్కృతి సంప్రదాయాలు బోధించే విధ్యావిధానం లేకపోవడం విచారకరమని ఇప్పటికైనా ఆ లోటును భర్తీచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. బాణాపురం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఆచార్య పరివస్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు, యాదాద్రి దేవస్థాన ఆస్థాన సిద్దాంతి సంపత్కుకార కృష్ణమాచార్య సిద్దాంతి, అచార్యులు ఆకెళ్ల జయకృష్ణ సిద్దాంతి, ఉన్నత శ్రీనివాసాదిత్య, ఫణివర కుమార్, ప్రహ్లాదచారి, తిరువెంగలాచారి, నరసింహ రామ సిద్దాంతి, సీతారామ సిద్దాంతి, శ్రీనాథ్, పజ్జూరి కృష్ణమూర్తి, మహేందర్‌రెడ్డి,వాసు, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన గ్రామాల్లో రైతుల భరోసా జమ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి భీమదేవరపల్లి గ్రామాన్ని ఎంపిక చేసారు. ఆదివారం సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేసారు. కాగా సోమవారం నాలుగు పథకాలలో ఒకటైన రైతుభరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మండల వ్యవసాయాధికారి పద్మ తెలిపారు. గ్రామసభలలో 456మంది అర్హులను గుర్తించగా 412మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. రూ.55,07,304 రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. మిగతా గ్రామాలలో రైతుభరోసా ఎప్పుడు అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

## ఐకెపి విఓఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఐకెపి విఓఎ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి వారికి పనిభారం తగ్గించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని డిఆర్‌డిఒ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఐకెపి విఓఎ ఉద్యోగులు సెర్ఫ్ సంస్థలలో గత 21 సం॥రాలుగా గ్రామీణ ప్రాంతాలలో విఓఎలు గా పనిచేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద, నిరుపేద మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.కీలకమైన పనులు చేస్తున్న విఓఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఐకెపి విఓఎ ఉద్యోగులకు శ్రీనిధి ఇన్సెంటివ్ అలవెన్సులు ఇప్పించాలని, ఆన్లైన్ పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విఓఎ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు బుద్ధు కోశాధికారి దనరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, కమిటీ సభ్యులు అంకన్న వనితా, రవీందర్, భారత్, శ్రీధర్ కళ్యాణి, రమేష్ ఆనంద్ లు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/కొండాపూర్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని టీజీ ఐఐసి చైర్మన్ నిర్మలజగ్గా రెడ్డి అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులై లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మండల కేంద్రమైన కొండాపూర్ లో నాలుగు సంక్షేమ పథకాలు ఆమె ప్రారంభించారు. 146 మందికి రేషన్ కార్డులు, 308 ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని రైతు భరోసా ,ఆత్మీయ , భరోసా, కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు కార్డులను అందజేసి ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. భూమి లేని రైతు కూలీల కోసం ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు ,మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ మండల ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి ఎంపిడిఓ శ్రీనివాస్ , తహసీల్దార్ అనిత,డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటీసీ నరసింహా రెడ్డి ,సోసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి ,మాణిక్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల హల్‌చల్..

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామ శివారులో గల ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మ గుడి తాళం పగలగొట్టి హుండితో పాటు ఇత్తడి శిఖరాన్ని ఎత్తుకెళ్లారు. హుడిలో మూడు నెలల ఆదాయం ఉండగా హుండిలోని నగదు తీసుకొని పక్కనే గల బావిలో ఖాళీ హుండిని పడేశారు. ఈ విషయమై గ్రామ గౌడసంఘం అధ్యక్షులు రామస్వామిగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## మర్పల్లి గ్రాము నుండి పండరీపురం పాదయాత్ర

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని మర్పల్లి గ్రామంలో సోమవారం విఠలేశ్వర మందిరం నుండి దిండి పాదయాత్రంగా బయలు దేరా ప్రతి సంవత్సరం సద్గురు అంబాదాస్ మహరాజ్ ఆధ్వర్యంలో గత 20సంవత్సరాల నుండి పండరీపురం పండరి నాథుని దగ్గరికి గ్రామస్తులు పాదయాత్రగా బయలు దేరు తున్నారుకొ ప్రతి సంవత్సరం పండరీపురం పండరి పాద యాత్ర వెళ్తామని గ్రామస్తులు తెలిపారు.

# పదవులు వస్తాయి.. ప్రజలకు సేవ చేయడమే ధర్మం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం సేవలు అమోఘమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణమండపంలో నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం పదవి విరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునితారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, మనం చేసే సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఓఆర్ఆర్ నుంచి మెదక్ వరకు 765 డి రోడ్డును నాలుగు నాలుగు లైన్లతో డివైడర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అంతేకాక నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మరొక అంబులెన్స్ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అమృత టు పథకంలో భాగంగా నర్సాపూర్ కు 12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి సేవలు అందించాలని గుర్తు చేశారు. నర్సాపూర్ అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎఫ్డిఎస్ కింద 40 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అట్టి నిధులను నిలిపివేసిందని గుర్తు చేశారు. నిలిచిపోయిన నిధులను మళ్లీ తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండి నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అంతకుముందు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తో పాటు ముఖ్య అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్, మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్, సత్యం గౌడ్, రమేష్ యాదవ్, రమేష్ యాదవ్, అంజి గౌడ్, కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, పాల్గొన్నారు.



## రెండు లక్షల వ్యయంతో గ్రంథాలయం ఏర్పాటు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** చదివిన బడిని మరవద్దని, పాఠశాలకు తన వంతుగా రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశానని వైద్య శాస్త్రవేత్త మన్నే ఉపేందర్ అన్నారు. సోమవారం పాపన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని తన సతీమణి వందనతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను సంపాదించుకున్న ఆస్తుల్లో ఎంతో కొంత సమాజ సేవకు వినియోగించాలని అన్నారు. తనకంటే ధనవంతులు ఎంతోమంది ఉన్నారని తమతోపాటు వారు కూడా వారు సేవ చేస్తే సమాజానికి ఎంతో లబ్ధి చేకురుతుందని పేర్కొన్నారు. తాను ఒబామా వైద్య సలహాదారుగా పనిచేశానంటే దాని వెనుక ఎంతో కష్టం ఉందన్నారు. తాను ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు వివిధ రకాలుగా వినియోగించుకోవడానికి ఏర్పాటు చేశానని కేవలం పత్రికలు పుస్తకాలు చదవడమే కాకుండా సైన్స్ పరంగా తాను తన మిత్రులతో కలిసి అమెరికా నుండి విద్యార్థులకు సైన్స్ క్లాసులు తీసుకోవాలన్న యోచనతో స్క్రీన్ ఏర్పాటు చేశానని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఆయన రెండు లక్షల వ్యయంతో లైబ్రరీ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు, స్థానికులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పాఠశాల చైర్మన్ భవాని, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విశ్రాంత మండల విద్యాధికారి మోహన్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజలకు సకాలంలో వైద్యం అందుబాటులో ఉండడమే లక్ష్యం

**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందుబాటులో ఉండడమే ప్రధాన లక్ష్యమని మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన 108 అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో 15 నుండి 20 కిలోమీటర్ల దూరం నుండి అంబులెన్స్ రావాలంటే సమయం పడుతుందని మండల కేంద్రంలో అంబులెన్స్ ఉండాలని ఉద్దేశంతో రాష్ట్రమంత్రికి విన్నవించగా అంబులెన్స్ మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతిలు జరిగేలా సిబ్బంది ఏర్పాటు చేయడానికి మంత్రి దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా, ఆర్ ఐ ప్రభాకర్, డాక్టర్ రమేష్, డాక్టర్ హర్ష, ఎంపిహెచ్ఓ మదన్ మోహన్, పిహెచ్ఎన్ ఏసు మని, సూపర్వైజర్ మార్త, ల్యాబ్ టెక్నీషియన్ శాంతి కుమార్, సిబ్బంది రజిత, స్రవంతి, జోష్ణ, రాజశేఖర్, పెంటయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, దుర్గప్ప గారి సత్యం గౌడ్, నాయకులు కరెంటు రాజా గౌడ్, ముత్యం గారి సంతోష్ కుమార్, నింగోల చెన్నయ్య, చిన్న రాములు, ఎండుగుల కృష్ణ, సాయిబాబాగౌడ్, వినోద్ నాయక్, పాల్గొన్నారు.



## బాలురకు అన్ని రంగాల్లో అభివృద్ధి అసరం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** చదువుతో పాటు బాలురకు అన్ని రంగాలోల అభివృద్ధి అసరమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నారాయణఖేడ్ ఆర్ శ్రీశైలం అన్నారు. సోమవారం నాడు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో ''బేటీ బచావో ..బేటీ పడవో'' లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లింగ వివక్షత అనే అంశంపై అవగాహన కార్యక్రమం తెలంగాణ సాంఘీక సంక్షేమ పాఠశాల /కళాశాల (బాలురు )నారాయణఖేడ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడ జరిగింది. ఈ సందర్బంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నారాయణఖేడ్ ఆర్ శ్రీశైలం ప్రసంగిస్తూ బాలల హక్కులు ,చట్టాలను ఫోక్సో చట్టం, నిర్భయ చట్టం, హెల్ప్ నెంబర్స్ 100, 101, 108, 1098 గురించి సైబర్ నేరాలు, మద్యపానం, ధూమపానం, వల్ల జరిగే అనర్థాల గురించి తెలియజేశారు. చదువుతో పాటు బాలురకు అన్ని రంగాలోల అభివృద్ది అవసరమని సూచించారు. జిల్లా మహిళా సాదికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త పల్లవ ,ఆడ పిల్లలను ఎలా గౌరవించాలో వివరించారు. బాలురు ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నతమైన వ్యక్తిత్వం గల వ్యక్తులుగా జీవించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానచార్యులు ,ఐసిడిఎప్ ప్రాజెక్టు సూపర్వైజర జమున , జిల్లా మహిళా సాధికారత కేంద్రం పైనాన్సియల్ స్పెషలిస్ట్ పి.నర్సింలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.



## నేటి ప్రజావాణికి 65 వినతులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ప్రతి సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 65 వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి ఐసిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి 65 మంది దరఖాస్తులు అధికారులకు సమస్యలు విన్నవించుకుంటూ ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్బంగ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవెన్యూ శాఖ 25, పౌర సరఫరాల శాఖ,2,మార్క్‌ఫెడ 1,సర్వే ల్యాండ్‌రికార్డు 9, పంచాయితీ ,పిటి విభాగం 4, పంచాయతీరాజ్ 2, మున్సిపల్ విభాగము 9. వెల్పేర్ డిపార్ట్‌మెంట్ 8, వ్యవసాయ శాఖ 2,పోలీసు శాఖ 1,రవాణా శాఖ, ,ఇతర రెగ్యులేటర్ శాఖలు 2 మొత్తం 65 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,డిఆర్ఓ పద్మజా రాణి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, సంబందిత శాఖల అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించిన దాతలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ నందు పదవ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహించే ప్రత్యేక తరగతులకు కోసం స్నాక్స్ అందించడానికి ముందుకు వచ్చిన దాతలు బందారం రాజు గౌడ్, కుమ్మరి పరశురాములు అభినందనీయులు అని పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి తెలిపినారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, మా గ్రామంలో పదవ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం పూట అల్పాహారం అందించడం తమకు సంతోషమని మంచి జిపిఏతో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లుట్లలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కర్రె లింగంగౌడ్‌కు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతోమంజూరు అయిన రూ. 37,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును, ముంద్రాతి లచ్చయ్యకు మంజూరు అయిన రూ. 37,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ బీఆర్ఎస్ నాయకులు చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బబ్బురి వెంకటేశ్‌యాదవ్, పిల్లి శివకుమార్, డాక్టర్ సంద్ర సుదర్శన్, పెద్దగౌడ బుర్ర పెద్దపోచాగౌడ్, పిల్లి కృష్ణ, బోను పుల్లయ్య, గుల్లయ్యగారి రాములు, జనుముల గణేశ్, పిల్లి కిష్టయ్య, పిల్లి శ్రీనివాస్, మొనెగారి సత్తయ్య, డప్పు వెంకటేశ్, సీఆర్ఐ సత్యనారాయణ, మంగళపర్తి మల్లేశ్, దాసరి వీరేశ్, చింత భాగయ్య తదితరులు ఉన్నారు.